జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కిర్గుల్ బి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలను ప్రదర్శించి ఆహూతులకు వివరించారు. అనంతరం సభనిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్ రెడ్డి , గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






ఆదివారం 01-3-2026 | పేజీలు: 16


# ఐదుగురి దోపిడీ ముఠా అరెస్ట్, రిమాండ్

- ఆరుగురు పై కేసు నమోదు, నిందితుల్లో ఒక బాల నేరస్థుడు
- ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ లో, రిమ్స్ లో, సెల్ఫోన్ లు దోపిడీ చేస్తున్న గ్యాంగ్
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు
- దోపిడి చేసిన 7 సెల్ ఫోన్లు తిరిగి స్వాధీనం
- నిందితులపై ఇదివరకే ఇలాం టి నేరాల కేసులు నమోదు
- టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు

10 లో




**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తరచుగా పలు దోపిడీ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు మూట సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ కు తర లించినట్లు టూ టౌన్ ఇన్స్పె క్టర్ నాగరాజు తెలిపారు.ఎ-1: సయ్యద్ నవీద్ అలీ ఏ బడా ముష్రఫ్ o/శీ సయ్యద్ జహీర్, సంజయ్ నగర్, ఆదిలాబాద్. ఎ-2: మీర్జా ముష్రఫ్ బిగ్ ఏ చోటా ముష్రఫ్ (21) o/శీ మి ర్జా రహీమ్ బేగ్, వడ్డెర కాలనీ, ఆదిలాబాద్ నివాసి.ఎ-3: షేక్ బిలాల్ ఏ బిలాల్ అహ్మద్ (24) o/శీ షేక్ జాఫర్, వడ్డెర కాలనీ, ఆదిలాబాద్ నివాసి. ఎ-4: షేక్ హర్షద్ (26) o/శీ షే క్ అలీముద్దిన్, ఖానాపూర్ ఆదిలాబాద్ నివాసి.



## విడతల వారిగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**ఇచ్చోడ, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి)**

జామిడి గ్రామాన్ని విడతల వారిగా అన్ని రంగాల్లో అభివృ ద్ధి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ అన్నారు.ఇచ్చొడ మండలంలోని జామిడి గ్రా మంలో సీసీ రోడ్డు నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణా నికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామ స్తులు కోరిన కోరికలను తప్ప కుండా నెరవేర్చి గ్రామాన్ని వి డతల వారిగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని అన్నారు. రైతులు ఎక్కువగా ఉన్న జా మిడి గ్రామంలో పంటలకు నీ రు లేదని గ్రామస్తుల కంట త డిని విన్నానని కచ్చితంగా నీ రు అందించడానికి కృషి చేస్తా నని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నెర వేర్చుకు నే దిశగా అడుగులు వేస్తున్నా మని అ న్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్య కర్తలు ఆయా గ్రామాల సర్పం చులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి):** కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధు లతో జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి సమర్థ వం తంగా తీసుకెళ్లాలని, నిర్దేశిం చిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్ష తన జిల్లా అభివృద్ధి సమన్వ య, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల పనితీరు, పథకాల అమలు తీరుపై ఎం పీ సుదీర్ఘంగా సమీక్ష జరిపా రు.

10 లో



# శాస్త్రీయ దృక్పథంతోనే ఉజ్వల భవిష్యత్తు

- గుడిరేవు ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం
- అలరించిన ఇస్రో శాస్త్రవేత్త మల్లూరి ఆదిత్య ప్రసంగం
- అంధవిశ్వాసాలపై విద్యార్థుల సమరం.. వైజ్ఞానిక ప్రదర్శనలు

**దండేపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి) :** ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించిన రోజును పురస్కరించుకుని గుడిరేవు ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

**రాకెట్ ప్రయోగాలపై శాస్త్రవేత్త వివరణ:**

ఈ వేడుకలకు ఇస్రో (Xూ=ూ) శాస్త్రవేత్త మల్లూరి ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం ఆయనను ఘనంగా సన్మానించింది. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. అంతరిక్షంలోకి రాకెట్లను పంపే విధానం, వాటి పనితీరు, భూమికి సమాచారాన్ని చేరవేసే ప్రక్రియను కళ్ళకు కట్టినట్లు వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ కీర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు.

**ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్:**

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లూరి శ్రీనివాస్ తొలుత సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర మేళా (సైన్స్ ఫెయిర్) విశేషంగా అలరించింది. విద్యార్థులు తాము తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించి, వాటి వెనుక ఉన్న సూత్రాలను వివరించారు.

**మూఢనమ్మకాలపై అవగాహన:**

విజ్ఞానంతోనే అంధవిశ్వాసాలను పారద్రోలవచ్చని చాటుతూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, పాడిన పాటలు, ఉపన్యాసాలు ఆలోచింపజేశాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బి. రాజశేఖర్, సల్మాలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనిత, లచ్చన్న విద్యార్థులు పాల్గొన్నారు.



## బాల శాస్త్రవేత్తల ప్రయోగశాలగా వెల్గనూర్ పాఠశాల

**దండేపల్లి, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి ):** మండలంలోని వెల్గనూర్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. తొలుత నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు 118 మూలకాలతో కూడిన"నవీన ఆవర్తన పట్టిక "ను రంగులతో అద్భుతంగా చిత్రించి ప్రదర్శించారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు తిలకించిన వారిని ఆశ్చర్యపరిచాయి. తోటి విద్యార్థులు వీటిని ఎంతో ఆసక్తిగా గమనించారు. ముఖ్యంగా మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఎంతో ఆకట్టుకుంది. సమాజంలో వేళ్లూనుకున్న అంధవిశ్వాసాలను సైన్స్ ద్వారా ఎలా పారద్రోలవచ్చో విద్యార్థులు తమ నటనతో కళ్ళకు కట్టినట్లు వివరించారు.

# మందమర్రిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు..

**మందమర్రి, ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి ):** మందమర్రి పట్టణం హనుమాన్ టెంపుల్ ఆవరణలో మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం ఆంజనేయులు పాల్గొన్నారు. మొదటగా మేరు సంఘం గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్ స్వర్గస్తులైన సందర్భంగా మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం టైలర్స్, ముఖ్య అతిథుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ దర్జా లేని దర్జీ బతుకులుగా టైలర్స్ పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం టైలర్స్, బోటిక్, మిషన్ కుట్టే వారు, మగ్గం వర్క్ చేసే వారికి తగు సబ్సిడీలు, పనిముట్లు అందించి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కోరారు. వ్యాపార సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ వ్యాపారాలకు సబ్సిడీ కావాలనుకునే వారికి బ్యాంకు ద్వారా ఇప్పిస్తామని, మార్కెట్ కమిటీ ద్వారా తగిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.



టైలర్స్ కు ప్రతి సంవత్సరం మార్కెట్ వ్యాపార సంఘం అండగా ఉంటుందని తెలుపుతూ టైలర్స్ డే శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో మేరు సంఘం ఉపాధ్యక్షులు గట్ల సారంగపాణి, గంగన్న, రాయబారపు సుజిత్, కీర్తి శ్రీనివాస్, రాయబారపు రజిత, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, శివకుమార్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, రాము, మూర్తి, శంకర్, గౌస్, కొమురయ్య, గోపి, నరేష్, నస్రిన్, షాహీన్, సాగర్ పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ వేడుక



**దండేపల్లి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న పి. వరలక్ష్మి కి శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అల్లంల అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘర్ష రాజేశ్వరరావు, పాఠశాల సిబ్బంది కలిసి వరలక్ష్మి ని శ్యాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా హెచ్ఎం రాజేశ్వరరావు మాట్లాడుతూ.. వరలక్ష్మి ఎన్సీసీ విభాగంలో ఎన్నో శిక్షణలు పొంది, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ క్యాడెట్లుగా తీర్చిదిద్దారని, ఆమె సేవలు అభినందనీయమని కొనియాడారు.

## ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ వి. బాలయ్య, జూనియర్ సివిల్ ఇంజనీర్ గట్టయ్యలను శ్రీరాంపూర్ జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థకు వారు అందించిన దీర్ఘకాల సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీయల్ వింగ్ శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్‌తో పాటు జి.ఎం. కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జి.ఎం. ఆఫీస్ ఫిట్ కార్యదర్శి సందీప్, సిహెచ్‌పి పిట్ కార్యదర్శి జిల్లాల రవి, జి.ఎం. ఆఫీస్ ఫిట్ నాయకులు రాజేష్, చింతకాని సురేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను స్మరించారు. సంఘ ఐక్యతను చాటేలా, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## వెలుగు మట్ల పేదల గృహాల కూల్చివేత దుర్మార్గమైన దుర్మార్గ చర్య



**ఫిబ్రవరి 28, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:**వెలుగు మట్ల పేదల గృహాలు కూల్చివేత దుర్మార్గమైన చర్య.పేదలు ఇండ్లస్థలాలకు ఆక్రమించిన భూమి 272 కోట్లురూపాయలు అవుతుంది. అని చెప్తున్నారు.ప్రభుత్వంకు మేలుచేయడానికే ఈచర్య అంటున్నారు.అసలు అదికారులు దృష్టిలో ప్రభుత్వం అంటే ఎవరు?ప్రజలు కాదా?గాలిఅంచనాలు వేయడానికి మీరు అధికారులా? రియల్ ఎస్టేట్ బ్రోకర్లా? అసలు ఈ అంచనాకు మీ ప్రాతిపదిక ఏమిటి ?ప్రకటించండి. 31ఎకరాలకు 272కోట్లు భూమి విలువ ఏ ప్రాతిపదికన నిర్ధారించారు.ఒకవేళ పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమి విలువ పెరిగితే ఇలాగే కూలగొట్టి ప్రభుత్వం స్వాధీనం చేస్తారా?ఒకవేళ మీరు నిర్ధారించిన భూమి విలువ నిజమే అయితే ఇటీవల కలెక్టర్ కార్యాలయం కొరకు భూమి సేకరించారు.వారందరికీ అదే న్యాయం కలిగించాలి కదా? 1969 ప్రాంతంలో వినోబావేకు 306ఎకరాలు భూదాన్ ఉద్యమంలో ఓ భూస్వామి దానంగా ఇచ్చారు.అయితే ఈ31ఎకరాల భూమి మినహాయిస్తే మిగతా275ఎకరాల భూమి ఏమైంది?దాన్ని స్వాధీనం చేసుకోవాల్సిన బాధ్యత మీమీద లేదా?ఎవడికి వారు భూదానోద్యమం భూమి ఒకసారి దొంగ రిజిస్ట్రేషన్ లు చేసుకొని మీ కళ్ళముందే ఎకరాల కెకరాలు పెన్సింగ్ లు చేసుకుంటుంటే ప్లాట్లు చేసి అమ్ముకుంటుంటే ఏమిచేస్తున్నారు.మీరుతీసుకున్నచర్యలు ప్రకటించండి.పేదలవి కూలగొడతారు.వారిజోలికి వెళ్ళే దమ్ము ధైర్యం మీకు లేదా?మిగతా 275ఎకరాలు ప్రభుత్వ స్వాధీనం చేస్తేమీరుచెప్పిన ప్రకారం 2700కోట్లఆదాయం వస్తుంది కదా?వాటిని ఎందుకు ముట్టుకోరు.చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పేదల తరపున కొట్లాడుతున్న ప్రతినిధుల పై అక్రమ కేసులు పెట్టి వేధించడం నిజంకాదా?వారు ప్రజలకు ధైర్యం ఇవ్వకుండా జైలుపాలు చేయడం కుట్రకాదా?గత పదేళ్ళుగా మీరు కరెంట్ ఇవ్వకపోయినా,నీళ్ళు ఇవ్వకపోయినా వారు వేసుకున్న చందాలతోటే వాటి నిర్వాహణ చేసుకున్న నిర్వాహకులు పై చీటింగ్ కేసులు పెట్టడం ఎవరి ప్రయోజనాలకోసం. దుర్మార్గమైన చర్యను సమర్థించుకోవడానికి వాళ్ళపై దుష్ప్రచారం ఎందుకు చేస్తున్నారు,ఈదుశ్చర్యలో బాగం అయిన మంత్రులు,రియాల్టర్ వ్యాపారులను రక్షించడానికి కాదా? ఒక్కరోజు అదికారులు స్నానం చేయకుండా , కరెంట్ దీపం లేకుండా ఉండండి. కలెక్టర్ ఛాంబర్ నుండి చూస్తే నిత్యం కూలగొట్టి న వినోభావే కాలనీ వాసులు కనిపిస్తారు.రాత్రికి రాత్రి వారు ఆక్రమణదారులు ఎలా అయ్యారు?వారక్కడనివాసం ఉన్న విషయం ఇప్పటికే మీకంటే ముందు బాధ్యతలు నిర్వహించిన ముగ్గురు కలెక్టర్ లు మారారు, వారికి కనిపించని ఆక్రమణదారులు మీకే వారు ఆక్రమణదారులుగా ఎలాకనిపించారు? ప్రజలకు జీవించే హక్కు లేదా?కోర్టు ఉత్తర్వులు పై వారికి వ్యక్తి గత నోటీసులు ఇచ్చి సమయం ఇవ్వకుండా పసిపిల్లలను గూడా భయభ్రాంతులకు గురిచేసేలా, అధికారిక సామూహిక దాడిచేసిన, భయభ్రాంతులకు గురి చేసిన అధికారులపై చర్యలు ప్రభుత్వం ఎందుకు తీసుకోదు.ప్రక్కనే ఉన్న మాజీ మంత్రి, ఇప్పుడున్న రెవెన్యూ మంత్రి,ఉప ముఖ్యమంత్రి అనుచరుడు,మరో మంత్రి వద్ద ఉన్న భూములు ,వాటిచరిత్ర వివరాలు,ప్రజలముందు ప్రకటించండి.మీనిజాయితీ నిరూపించుకొండి.పేదలు ఇళ్ళుకూల్చడంపై విచారణ సంఘం వేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టిఆర్ఎస్(డీ)పార్టీ డిమాండ్ చేస్తుంది.అదికారులు దయచేసి తప్పుడు ప్రకటనలతో జరిగిన సంఘటన లకు "మసిపూసి మారేడు కాయ "చేయడం కాకుండా ప్రజల పన్నులతో జీతం తీసుకుంటున్న అధికారులు ఆలోచించాలి.

## మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ కుతంత్రాలు

**ంచిర్యాల, 28, ఫిబ్రవరి,( ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నాలను బట్టబయలు చేస్తాం మంచిర్యాల సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల మధ్య చిచ్చు రాజేసి, అడ్డదారిలో రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తీవ్రంగా ఆరోపించారు. చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణల రాజకీయ కుట్రలను క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. అధికార మదంతో, డబ్బు అహంకారంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల పొత్తులో భాగంగా సిపిఐబిఆర్ఎస్ కలిసి డాక్టర్ రాజా రమేష్ సతీమణి డాక్టర్ సంధ్యారాణిని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించగా, క్యాతనపల్లి ప్రజలు హృదయపూర్వకంగా ఆశీర్వదించి అఖండ విజయాన్ని అందించారని గుర్తు చేశారు. ఇది రెండు పార్టీల మధ్య ఉన్న పరస్పర నమ్మకం, అవగాహనకు నిదర్శనమని, దీన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు విషప్రచారానికి దిగారని మండిపడ్డారు. ప్రజా తీర్పును గౌరవించలేని మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ,బిఆర్ఎస్ మధ్య విభేదాలున్నాయంటూ పుకార్లు సృష్టించడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఓటమిని అంగీకరించలేక చిచ్చు రాజేయడం రాజకీయ నైతికతకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. సిపిఐ గతంలో అనేక పర్యాయాలు సర్పంచ్, ఎంపిపి పదవులను నైతికంగా గెలుచుకుందని, ఏనాడూ ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా ఆశయాలకే కట్టుబడి పనిచేసిందని వివరించారు. పదవుల కోసం సిద్ధాంతాలను అమ్ముకునే సంస్కృతి తమ పార్టీకి లేదని, అధికార దుర్వినియోగానికి తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అవకతవకలు, గెలిచిన అభ్యర్థులపై దాడులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిళ్లు తేవడం వంటి అప్రజాస్వామిక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి పనులను పక్కనబెట్టి, కేవలం అధికార బలంతో కౌన్సిల్ ఎన్నికలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఎంత ప్రయత్నించినా ప్రజల అభిమతాన్ని తారుమారు చేయలేరని స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో సిపిఐ,బిఆర్ఎస్ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, అభ్యర్థుల ఎంపిక పరస్పర అవగాహనతోనే జరిగిందని మరోసారి పునరుద్ఘాటించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం కూడా క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠం కోసం చేసిన కుట్రలో భాగమేనని ఆరోపించారు. అక్రమ కేసులకు, పిటి వారంట్లకు న్యాయస్థానాలు తిరస్కరణ ఇవ్వడం మంత్రి కుట్రలను బట్టబయలు చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి 'వాష్‌రూమ్' పేరిట సుమారు 30 నిమిషాల పాటు బయట గడపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు.



## ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

**మంచిర్యాల, .ప్రజాజ్యోతి:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ మినిస్ట్రీయల్ వింగ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ సూపరింటెండెంట్ వి. బాలయ్య, జూనియర్ సివిల్ ఇంజనీర్ గట్టయ్యలను శ్రీరాంపూర్ జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థకు వారు అందించిన దీర్ఘకాల సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీయల్ వింగ్ శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్‌తో పాటు జి.ఎం. కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జి.ఎం. ఆఫీస్ ఫిట్ కార్యదర్శి సందీప్, సిహెచ్‌పి పిట్ కార్యదర్శి జిల్లాల రవి, జి.ఎం. ఆఫీస్ ఫిట్ నాయకులు రాజేష్, చింతకాని సురేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను స్మరించారు. సంఘ ఐక్యతను చాటేలా, స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## దరోగపల్లి అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసిన ఎంపీవో



**పెంచికల్పేట, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):** మండలంలోని దరోగపల్లి గ్రామములోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీవో మహేందర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే సమయంలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో సమయపాలన పాటిస్తూ సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. తనిఖీ అనంతరం కేంద్ర నిర్వహణపై వివరాలు తెలుసుకొని అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణిహరీష్ పంచాయతీ సెక్రటరీ మధుకర్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంతో కిడ్జీ పాఠశాల ముందస్తు ఆరోగ్య చర్యలు



**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పురపాలక పరిధిలోని లక్ష్మీనగర్‌లో ఉన్న కిడ్జీ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని యాజమాన్యం నిర్వహించింది. చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్సలు, మందులు అందజేయడం, అలాగే తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల సహకారంతో సూపర్ స్పెషాలిటీ వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంచిర్యాలలోని వైష్ణవి డెంటల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అవని పిల్లల ఆసుపత్రి, రోజిత చర్మ సంబంధ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు. డాక్టర్ నాగార్జున, డాక్టర్ బుక్క వైష్ణవి, డాక్టర్ రోహిత్, డాక్టర్ రఘు వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 92 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వచ్చే సాధారణ వ్యాధులు, వాతావరణ మార్పులతో వచ్చే ఆరోగ్య సమస్యలు, దంత సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్సలు అందించారు. కిడ్జీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కిరణ్ మై ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యంపై యాజమాన్యం చూపిన ముందస్తు ప్రణాళికను తల్లిదండ్రులు అభినందించగా, కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్తులో పరిశోధనా రంగంలో రాణిస్తూ, సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రయోగాలు చేయాలి




**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూషతో పాటు వివిధ సైన్స్ డిపార్ట్మెంట్ల అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మైక్రో బయాలజీ, బోటనీ, గణితం, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాలకు చెందిన విద్యార్థినులు అనేక వినూత్న ప్రయోగాలు, శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్లాంట్ టిష్యూ కల్చర్, ఎలిమెంట్స్ ప్రాధాన్యత, బీట్‌రూట్ రసాయన శాస్త్రం, సర్వైకల్ క్యాన్సర్ అవగాహన, పి-ఎన్ జంక్షన్ డయోడ్, డీఎన్ఏ నిర్మాణం, బ్లడ్ గ్రూప్ ఫలితాలు, టైమ్ సిరీస్, ప్రొబబిలిటీ, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ప్రయోగాలు నిర్వహించి వాటి విశిష్టతను విద్యార్థినులు సందర్శకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో పరిశోధనా రంగంలో రాణిస్తూ, సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రయోగాలు చేయాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగితే మహిళలు అన్ని రంగాల్లో అగ్రగాములవుతారని తెలిపారు. ఎన్ఎస్ఎస్1 కో-ఆర్డినేటర్ కె. రజిత, ఫిజిక్స్ విభాగాధిపతి రిజ్వాన గారి ఆధ్వర్యంలో ఈ. శైలజ, డా. జీ. సరిత, ఏ. కవిత, జీ. సంధ్యారాణి, జిక్రాన్, ఎమ్. ప్రణయ, ఏ. అరుంధతి తదితరులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థినుల ప్రతిభ, అధ్యాపకుల మార్గనిర్దేశంతో నేషనల్ సైన్స్ డే వేడుకలు విశేషంగా నిలిచాయి.

## చెన్నూర్‌మంచిర్యాల మధ్య కొత్త బస్ సౌకర్యం కోరుతూ డిపో మేనేజర్‌కు వినతి




**మంచిర్యాల, 28, ఫిబ్రవరి,( ప్రజా జ్యోతి ):** మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ) డిపో మేనేజర్‌ను కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే అలాగే రాష్ట్ర మంత్రి డా . వివేక్ వెంకటస్వామి అందజేసిన లేఖను డిపో మేనేజర్‌కు అందజేశారు. చెన్నూర్ నుంచి మంచిర్యాల వరకు ఉదయం 7 గంటలకు అంగరాజ్‌పల్లి, ఎర్రగుంటపల్లి ఎక్స్ రోడ్, గంగారం, కొత్తపల్లి, మద్దికల్, ఆరేపల్లి, భీమారం మార్గంలో బస్ సౌకర్యం కల్పించాలని, అలాగే సాయంత్రం 5 గంటలకు మంచిర్యాల నుంచి చెన్నూర్‌కు అదే మార్గంలో బస్ నడపాలని వినతి పత్రంలో కోరారు. ఈ మేరకు స్పందించిన డిపో మేనేజర్ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పమల్ల పున్నం చందు, ఉప్పమల్ల శ్రీనివాస్, నిట్టూరి సందీప్, అన్నమొల్ల అశోక్ లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు.



**జన్నారం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ప్రారంభించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్టు, మోడల్లు, ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మూఢనమ్మకాల కు దూరంగా ఉండి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ మూల రేణుక ఉపాధ్యాయులు రాజేశం,కస్తూరి శ్రీకాంత్, వనిత ,సుజాత, సమ్రీన్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## డ్రోన్ వాడకం వలన అక్రమాలను అరికట్టవచ్చు.



**జన్నారం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్ ఇందనపెల్లి అటవీ ప్రాంతంలో శనివారం రోజున హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి వచ్చిన జియో ఇన్ఫర్మేటిక్ సిస్టం(+ఎ) అధికారి రవికిరణ్ మరియు సిబ్బంది జన్నారం అటవీశాఖ సిబ్బందికి డ్రోన్ వాడకంపై శిక్షణ ఇచ్చారు. డ్రోన్ వాడకం వలన అటవీ పర్యవేక్షణ సులభం అవుతుందని విలువైన చెట్లను నరికే వారిని అక్రమ రవాణా చేసే వారిని ఇసుక రవాణా చేసే వారిని సులభంగా కనుక్కోవచ్చని అలాగే వన్యప్రాణుల కదలికలు అడవిలో సంభవించే మంటలను కనుగొనవచ్చని శిక్షణాధికారులు తెలిపారు. ఇకనుండి జన్నారం డివిజన్లో నిరంతరం డ్రోన్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని రాత్రి సమయంలో కూడా థర్మల్ సిగ్నిచర్(జంతువు తన చుట్టూ ఉన్న పరిసరాల కంటే ఎక్కువ వేడిని విడుదల చేస్తుంది. ఈ వేడి రేడియేషన్ ను "థర్మల్ సిగ్నిచర్" అంటారు.

## సబ్సిడీ మీద అందుబాటులోకి వ్యవసాయ డ్రోన్స్

**జన్నారం,ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 40% రాయితీ మీద గరిష్టంగా నాలుగు లక్షల వరకు సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు పంపిణీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళా సంఘాలు, సొసైటీలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్లు, దరఖాస్తు చేసుకోగలరని మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారిని గాని లేదా మండల వ్యవసాయ అధికారి ని నేరుగా సంప్రదించవచ్చని అన్నారు.దరఖాస్తు ఫారం,డ్రోన్ కొటేషన్,సంగం యొక్క డ్రోన్ కొనుటకు తీర్మానం, సంఘం యొక్క రిజిస్ట్రేషన్ మరియు ఎకౌంట్ స్టేట్మెంట్ నకలు తో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.ఇది పూర్తిగా పిఎసిఎస్ సొసైటీలకు , సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మాత్రమే అర్హులని అన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సహకారం!



**మంచిర్యాలప్రతినిధి ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థులతో పాటుగా మోడల్ స్కూల్లో, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లోని విద్యార్థులకు ప్రభుత్వం పలు విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ అండ్ ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి విద్యార్థుల విద్యాభివృద్ధి మరియు సామాజిక పురోగతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఎస్సి కార్పొరేషన్ మరియు ఎస్సి వెల్ఫేర్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ,జిల్లాలో ఎస్సి విద్యార్థుల సంఖ్య పెంపు, ఉన్నత విద్యావకాశాల విస్తరణ మరియు ప్రభుత్వ పథకాల పూర్తి అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు.విద్య ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమని,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు చదువులో ముందుకు రావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎస్సి విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలు, ప్రోత్సాహక ఉపకార వేతనాలు,ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన అండగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.అర్హులైన ప్రతి విద్యార్థి ఆన్లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని ఈ పథకాల ప్రయోజనాలు పొందాలని సూచించారు.పథకాలపై సమాచారం లేకపోవడం వల్ల లేదా సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధి కోల్పోకూడదని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించామని తెలిపారు.ఉపకార వేతనాల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా ఉండేందుకు కుల ధృవీకరణ పత్రాలు,ఆదాయ ధృవీకరణ పత్రాలు వేగంగా జారీ చేయాలని సంబంధిత మండల తహసీల్దార్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చామని వెల్లడించారు.అదేవిధంగా జిల్లా పరిధిలోని ప్రతి మండల ఎడ్యుకేషన్ అధికారులకు విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు,త్వరలో జరిగే పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక దశలని పేర్కొంటూ,ఎస్సి మోడల్ స్కూల్స్ తో పాటుగా ఎస్సి వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలు జీవితానికి అంతిమ లక్ష్యం కావని,అవి ఒక మెట్టు మాత్రమేనని గుర్తుచేశారు. క్రమశిక్షణ, కష్టపడి చదివేతత్వం, ఉపాధ్యాయుల మార్గ దర్శకత ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలు అధిరోహిం చగలరని అన్నారు. ఎస్సి వెల్ఫేర్ హాస్టళ్లు,మోడల్ స్కూల్స్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్ విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం,వసతి సదుపాయాలు సమర్థంగా అమలవుతు న్నాయని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం,పోషణ,సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తారని స్పష్టం చేశారు.సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యలో,ఉద్యోగాల్లో,పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిస్తేనే సమాజం ముందుకు సాగుతుందని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి, సమాజ మార్పుకు మూలాధారం అని ఆయన అన్నారు. ఎస్సి విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగి తమ కుటుంబాలకు, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని దుర్గా ప్రసాద్ భరోసా ఇచ్చారు.

# పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలు నేటి ఉద్యోగులకు స్ఫూర్తి కావాలి

**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలను నేటి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించి పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల కృషి ప్రశంసనీయమని, కిందిస్థాయి నుంచి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగిన ఉద్యోగులు ఎంతోమందున్నారని, వారిని రోల్ మోడల్‌లుగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఏరియా డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సురేందర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎస్‌వోటు జీఎం సత్యనారాయణ, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారి ఆనంద్ కుమార్, పర్చేజ్ డిపార్ట్‌మెంట్ అధికారి చంద్రశేఖర్, అధికారి పద్మావతి, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తరపున బద్రి బుచ్చయ్య, జీఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు. నేడు పదవీ విరమణ పొందిన ఉద్యోగుల్లో పర్చేజ్ డిపార్ట్‌మెంట్‌లో సుదీర్ఘకాలం



పనిచేసిన డిప్యూటీ సూపర్‌డెంట్ వి. బాలయ్య, సివిల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జూనియర్ ఇంజనీర్ గట్టయ్య ఉన్నారు. ఈ సందర్భంగా జీఎం సహా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పూల బొకేలు, పూలమాలలు, శాలువాలతో ఉద్యోగుల దంపతులను ఘనంగా సన్మానించారు. సింగరేణి యాజమాన్యం తరఫున సూట్‌కేస్, జీఎం కార్యాలయ ఉద్యోగుల తరఫున గోల్డ్ రింగ్, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, సింగరేణి ఏరియా క్లరికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబయ్య, ఇతర ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది జిల్లాల రవి, జి. నవీన్, మాసాడి శ్రీనివాస్, రాజేష్, భారతి, అరుంధతి రాజేష్ చింతకాని రవి సురేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కమ్మర్‌గాంలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన..

**పెంచికల్పేట, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి ):** మండలంలోని కమ్మర్‌గాం గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను హౌసింగ్ ఏఇ అక్షిత పరిశీలించారు. బేస్‌మెంట్ స్థాయి పూర్తిచేసుకున్న లబ్ధిదారులు ఆలం నవలోక, ఆత్రం నాగుబాయి, తలండి పద్మ, ఇళ్లను పరిశీలించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఎఇ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ర శోభ భాస్కర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి గణేష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పోర్తేటి శ్రీహరి, వార్డు సభ్యుడు ఆలం బానయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా సంబరం మధ్య రోడ్డు పనుల ప్రారంభం



**జైపూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** జైపూర్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు మిట్టపల్లి గ్రామంలో ఉత్సాహంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఫైనల్‌లో టేకుమట్ల, ఖాజిపల్లి (భీమారం) జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో టేకుమట్ల జట్టు విజేతగా నిలిచి రూ.20 వేల నగదు బహుమతిని అందుకుంది. కాజిపల్లి (భీమారం) జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.10 వేల బహుమతి సాధించింది. విజేతలకు సర్పంచ్ ట్రోఫీలు ప్రదానం చేశారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ పెరుగుతాయని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, గ్రామంలోని కొమ్ముగూడెం 9వ వార్డులో అక్కపెల్లి శ్రీనివాస్ ఇంటి నుంచి అక్కపెల్లి రాజయ్య ఇంటి వరకు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ మనోహర్ శంకుస్థాపన చేశారు. గ్రామ సభలో ఈ రోడ్డు అంశంపై మాట్లాడిన సమయంలో తనపై అక్రమ కేసులు నమోదు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అభివృద్ధి పనులను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంట్రాక్టర్ తిరుపతి, టేకుమట్ల సర్పంచ్ వెంకటేష్, గ్రామ యువత పాల్గొన్నారు.

## సృష్టి నవోదయ స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే సంబరాలు

**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సృష్టి నవోదయ (ఇంగ్లీష్ మీడియం) స్కూల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. సర్ సి . వి . రామన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్‌లోని వివిధ ఆవిష్కరణలు, వాటి అవసరం, సమాజానికి ఉపయోగాలను ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, భారతదేశంలో సైన్స్ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిన గొప్ప శాస్త్రవేత్త సి.వి. రామన్ అని కొనియాడారు. భారతదేశానికి సైన్స్ రంగంలో తొలిసారిగా నోబెల్ బహుమతి సాధించిన ఘనత సి.వి. రామన్‌కే దక్కిందని గుర్తు చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడం కాలానుగుణ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబాల రజిత, వైస్ ప్రిన్సిపల్ బోనగిరి రమాదేవి, ఉపాధ్యాయులు రమ్య, దీపిక, విద్య, శిరీష, స్వరూప, సౌందర్య తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## సుదీర్ఘ సేవలందించిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం



**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సమాజ శ్రేయస్సు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ కుటుంబ క్షేమాన్ని సైతం పక్కనబెట్టి నిరంతరం విధులు నిర్వర్తించేది పోలీసులు మాత్రమేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు ఇకపై తమ కుటుంబాలతో ఎక్కువ సమయం గడపాలని ఆయన ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఎస్సై నక్క శామ్యూల్ పాల్ (సీసీఎస్, మంచిర్యాల), ఎస్సై నూనే శ్రీనివాస్ (మందమర్రి), ఏఎస్సై హెచ్. వెంకటేష్ బాబు (గోదావరిఖని వన్ టౌన్), ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. అలీముద్దీన్ (సీఏఆర్, రామగుండం), హెడ్ కానిస్టేబుల్ ఎం. విజేందర్ రెడ్డి (జూలపల్లి)లను పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణ సమయంలో పోలీస్ అధికారులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన ఘన చరిత్ర పోలీస్ శాఖకుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాను



**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్కే7 , ఆర్కేఎన్‌టీ గనులను జనక్ ప్రసాద్ (సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్) శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్కే7 గనిలో కార్మికులతో సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారి మాటల్లోనే తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్కే7 గని కార్మికులు జనక్ ప్రసాద్‌ను పూల బొకేతో స్వాగతించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం, జెట్టి శంకర్ రావు (కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు) సారథ్యంలో ఆర్కేఎన్‌టీ గనిలో పదవీ విరమణ పొందుతున్న ఐరెడ్డి తిరుపతి రెడ్డి (హెచ్ఓఎం) ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ) పదవి విరమణ సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, తిరుపతి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, ఐరెడ్డి తిరుపతి రెడ్డి గనిలో కార్మికుల వెన్నంటి నిలబడి, వారి సమస్యలను యాజమాన్యంతో ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేసి కార్మికుల మన్ననలు పొందారని ప్రశంసించారు. అలాగే ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో డిప్యూటీ జనరల్ సెక్రటరీగా యూనియన్ బలోపేతానికి విశేష కృషి చేసి, తోటి ట్రేడ్ యూనియన్ నాయకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర, బ్రాంచ్, మైన్ నాయకులు, అలాగే గనిలోని వివిధ సెక్షన్‌లు, డిపార్ట్మెంట్‌లకు చెందిన కార్మికులు పాల్గొని ఐరెడ్డి తిరుపతి రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీహెచ్. భీమ్ రావ్, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, ల్యాగల శ్రీనివాస్, ఎ. రవీందర్ రెడ్డి, అశోక్, కిషన్, ఆర్కేఎన్‌టీ పిట్ కార్యదర్శి మహేందర్, ఆర్కే7 పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణతో పాటు రెండు గనుల పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

**జైపూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలోని ఎస్‌టిపిపి సమీపంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మతిస్థిమితం లేని వ్యక్తి రహదారి దాటుతుండగా అతివేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి పరారైంది. ఢీకొన్న ప్రభావంతో అతడు రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగుతోంది. అతని గుర్తింపు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. పరారైన వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు స్థానిక ఎస్సై రాజశేఖర్ వెల్లడించారు. రహదారులపై అతివేగంగా వాహనాలు నడపకూడదని, ముఖ్యంగా జనసంచారం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






## మంచిర్యాల చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మంచిర్యాల, 28, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణం లక్ష్మీనగర్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యుడు శ్రీ శ్యామ్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ ఎగ్జిబిషన్ గ్యాలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దాదాపు 150 వర్కింగ్ మాడ్యూల్స్ తయారు చేసి ప్రదర్శించగా, వారి ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ప్రిన్సిపాల్ అయూబ్ తన ప్రసంగంలో జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సుమారు 100 మంది తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు 50 శాస్త్రీయ సూత్రాలను ఆపకుండా పఠించడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎమ్ అరవింద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్, కో-ఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, ఇంచార్జిలు శ్యామ్, అనగమాతతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైష్ణవి డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి28(ప్రజాజ్యోతి):** మంచిర్యాల నగరంలోని ఒక ప్రైవేట్ పాఠశాలతో పాటుగా లక్ష్మీనగర్ కాలనీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఒక ఆదర్శ కార్యక్రమాన్ని వైష్ణవి డెంటల్ నిర్వహించింది. ముందస్తు చర్యల్లో భాగంగా చిన్నారుల్లో వ్యాధులను తొందరగా గుర్తించడం,అవసరమైన చికిత్సలు సూచించడం, తల్లిదండ్రులకు ఆరోగ్య అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం లభించింది. ముఖ్యంగా వైష్ణవి డెంటల్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, అవని చిల్డ్రన్స్ హాస్పిటల్,రోజిత స్కిన్ హాస్పిటల్ వైద్యులు నాగార్జున,బుక్క వైష్ణవి,రోహిత,రఘువంశీ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించబడింది. 92 మంది విద్యార్థులకు ఉచిత పరీక్షలు ఈశిబిరంలో మొత్తం 92 మంది విద్యార్థులు పాటుగా వారి తల్లిదండ్రులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లలకు సాధారణంగా వచ్చే జ్వరాలు,వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు,దంత సమస్యలు, చర్మ సంబంధిత ఇబ్బందులను ముందుగానే గుర్తించి తగిన సూచనలు మరియు చికిత్సా మార్గాలు వివరించారు. అవగాహన ఆరోగ్యమే మహాభాగ్యం పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ మై ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు ఈకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పాఠశాల యాజమాన్యం చూపిన ముందస్తు ప్రణాళికను తల్లిదండ్రులు,వైద్యులు అభినందించారు. సమాజానికి ఉపయోగకరమైన ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి, సేవలందించిన వైద్యులకు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను తరచుగా నిర్వహించాలని తల్లిదండ్రులు వైద్యులను కోరారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న - కుమారి గ్రామ బాలవికాస కేంద్రం



నేరడిగొండ ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి ): ఆదిలాబాద్ జిల్లాలో రెండవ బాలవికాస కేంద్రంగా ఏర్పాటు కాబడ్డ కుమారి బాలవికాస వాటర్ ప్లాంట్ పాలకవర్గానికి వరంగల్ ఫాతిమా నగర్ లో నిర్వహించిన సర్వసభ్య రాష్ట్ర సమావేశంలో ఆదిలాబాద్ జిల్లాలోని కుమారి గ్రామ బాలవికాస వాటర్ ప్లాంట్ కు ఆర్థిక క్రమశిక్షణ నిర్వహణ తీరుకు మెయింటెనెన్స్ సరిగా నిర్వహించే తీరుకు బాలవికాస రాష్ట్ర డైరెక్టర్ చవాల్ రెడ్డి ఉత్తమ అవార్డును పాలకవర్గ అధ్యక్షులు చంద్ర సోమరావు గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, బాలవికాస వాటర్ ప్లాంట్ కార్యవర్గ సభ్యులకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ బాలవికాస వాటర్ ప్లాంట్ అధ్యక్షులు సర్పంచ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఇది కుమారి గ్రామ ప్రజలందరికీ సహకారంతో లభించిందని ఈ గ్రామంలో చాలా సంవత్సరాలుగా బాలవికాస దీవిస్తున్నారని ప్యూరిఫై నీటిని సేవిస్తున్నారని దీనివల్ల చాలా వ్యాధులు రాకుండా ఉంటున్నాయని ఇది తమ అందరికీ గర్వకారణమని ఈ అవార్డు రావడంతో తమకేంతో ప్రోత్సాహం లభించిందని దీని వెనకాల నిర్వాహకులు ఆరెపల్లి చిలుకయ్య కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్ అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను సర్పంచులు చిలకయ్యని అభినందించారు. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్రావు, వైస్ చైర్మన్ గుండెన భోజన్న, క్యాషియర్ పుట్టవతి శ్రీనివాస్, రైటర్ యు ప్రభాకర్ గౌడ్, సభ్యులు రెడ్డ కమలాకర్ రెడ్డి, వి శేఖర్, టీ. శంకర్, దొనకొండ భూమన్న, బూతి అడేళ్లు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించాలి

**మండల విద్యాఅధికారి మైసాజి**

**నాగభూషణ విద్యాలయంలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ**



బాసర, ఫిబ్రవరి28 (ప్రజా జ్యోతి): విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టి సారించాలని మండల విద్యా అధికారి మైసాజి అన్నారు. బాసర మండలంలోని నాగభూషణ విద్యాలయంలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు, ఉపాధ్యాయులతో కలిసి ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సర్ సివి రామన్ గొప్పతనాన్ని వివరించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డేను జరుపుకుంటారని, చంద్రశేఖర వెంకట రామన్ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఈ రోజునే తన విశ్లేషణమైన "రామన్ ఎఫెక్ట్"ను కనుగొన్నారని తెలిపారు. కాంతి పరివర్తనంపై ఆయన చేసిన పరిశోధన (రామన్ ఎఫెక్ట్) 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని తెచ్చిపెట్టింది, ఈ ఘనత సాధించిన మొదటి ఆసియన్ ఆయనే వివరించారు. అనంతరం మండల విద్యాధికారి మైసాజి విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ను తిలకించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంచుకొని కొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని సూచించారు. శాస్త్రం మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని, పరిశోధనాత్మక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు వివిధ సైన్స్ మోడళ్లను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అంతకుముందు సైన్స్ ఉపాధ్యాయులు విజ్ఞాన శాస్త్రం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సులోచన, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరగా ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సివి రామన్ సేవలు మరువలేనివి



సారంగాపూర్,ఫిబ్రవరి 28 , ప్రజా జ్యోతి : అడెల్లి గ్రామంలోని లోటస్ అడ్వాన్స్ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విక్ జోసెఫ్ మాట్లాడుతూ సివి రామన్ సేవలు మరువలేనివని, భౌతిక శాస్త్రంలో ప్రయోగాలు రామన్ ఎఫెక్ట్ ప్రయోగాలకు భారతదేశంలోని గాక ప్రపంచవ్యాప్తంగా గొప్ప ప్రశంసలు దక్కాయని అన్నారు.పాఠశాల కొరస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్ మాట్లాడుతూ వ్యక్తి దైనందిన జీవితంలో సైన్స్ ప్రముఖ ప్రాత వహిస్తుందని నాటికి నేటికీ సైన్స్ మూలాన ఎన్నో మార్పులు జరిగాయని ఈ మార్పుల వలన అనేక దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు.సైన్స్ ఉపాధ్యాయులు కావ్య సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను, విద్యార్థులు తమ ఆరోగ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పాటలు, నాటికల ద్వారా సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి,వినీత, సరస్వతి,అర్చన, మంజుల, రమా, శిరీష, రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల, 28,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

## రాయితీపై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ**

మంచిర్యాల, 28,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): క్రాంతి పై డ్రోన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ ఆర్.కె.వి.వై. - ఎస్.ఎం.ఎ.ఎం. 2025- 26 సంవత్సరానికి గాను జిల్లాకు 10 వ్యవసాయ డ్రోన్లను కేటాయించడం జరిగిందని, ఇందులో 3 డ్రోన్లు మంచిర్యాల డివిజన్, 3 డ్రోన్లు చెన్నూర్ డివిజన్, 2 డ్రోన్లు బెల్లంపల్లి డివిజన్, 2 భీమిని డివిజన్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ డ్రోన్లను 40 శాతం / 4 లక్షల రూపాయల రాయితీపై అందించడం జరుగుతుందని, జిల్లాలోని ఎఫ్.పి.ఓ.లు/ స్వయం సహాయక సంఘాలు/ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రూప్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉద్యానవన, ఆయిల్ పామ్ యంత్ర పరికరాలకు వ్యక్తిగతంగా రైతులు దరఖాస్తు చేసుకునే విధంగా సంబంధిత ఎ.డి.ఎ.లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రూప్ క్యాటగిరి క్రింద డ్రోన్లు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ తప్పనిసరని తెలిపారు.

## ఘనంగా అక్షర స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): జాతీయ సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకొని లక్ష్మణచాంద మండలం కనకాపూర్ గ్రామం లో గల అక్షర హైస్కూల్ లో సైన్స్ వేడుకలను శనివారం రోజున విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ నరేష్ రెడ్డి, రాజారెడ్డి, హాజరై విద్యార్థులు చేపట్టిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను తిలకించారు. అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతు సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలుగులోకి తీసుకెళ్లే సాధనమనీ, సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సైన్స్ పరికరాలను ప్రత్యేకంగా తయారుచేసి అవి చేసే పనుల ఉపయోగాల గురించి చక్కగా వివరించిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాము, ప్రిన్సిపల్ సునంద, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## వార్డ్ సభ్యుల శిక్షణ తరగతులు ముగింపు

**సారంగాపూర్, ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి :** మండలంలోని రైతు వేదిక భవనంలో జరిగిన ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యుల కోసం నిర్వహించిన మొదటి విడుత శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి.వారికి పంచాయతీరాజ్ చట్టం, విధులకు సంబంధించిన బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎంపీఓ అజీజ్ ఖాన్ ఈ వివరాలను వెల్లడించారు.శిక్షణలో పాల్గొన్న ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. రెండవ



విడత శిక్షణ తరగతులు మార్చి 2వ తేదీ, సోమవారం నుండి ప్రారంభం కానున్నాయని అధికారులు తెలిపారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

**సారంగాపూర్, ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి :** మండలంలోని ప్యారమూర్ గ్రామంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం జరిగింది. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య హాజరై ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై వివరించారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి, వివక్ష చూపకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని వెంకట నర్సయ్య ప్రజలకు సూచించారు. సామాజిక సామరస్యం, పౌర బాధ్యతలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మక్సూర్ వర లక్ష్మీ, ఉపసర్పంచ్ భీమారెడ్డి, నాయకులు లింగారెడ్డి, సాయన్న, జీపీఓ సవిత, పంచాయతీ కార్యదర్శి మహేందర్ సింగ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 28,( ప్రజా జ్యోతి) :** శాంతి భద్రతల పరిరక్షణ దృ ష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాం ఘిక కార్యక్రమాలు, అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా, ముందస్తు జాగ్ర త్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం కు భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి మార్చ్ ఒ కటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అ మలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలి యజేశారు. ఈ మేరకు శని వారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమా వేశాలు, ఊరేగింపులు, ధర్నా లు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కా ర్యక్రమాలు నిర్వహించ రాద ని, సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయు ధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరా లను ఉసిగొలిపేటువంటి ఆ యుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇ బ్బందికి దారి తీసే ప్రజా సమా వేశాలు, జన సమూహం లాం టివి పూర్తిగా నిషేధించ బడ్డా యని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయ ని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరై నా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉ న్న నిబంధనలను తప్పని స రిగా ప్రతి ఒక్కరు పాటించాల ని తెలిపారు.



## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నేరడిగొండ, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జెడ్పిహెచ్ఎస్)లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్'ను పురస్కరించుకుని విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయురాలు లావుడ్య పద్మ మాట్లాడుతూ సైన్స్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు రామన్ ఎఫెక్ట్‌ను ప్రయోగాల ద్వారా వివరించారు. పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**సారంగాపూర్, ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద ప్రాథమిక పాఠశాలలో శాస్త్రవేత్త సి.వి. రామన్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం క్విజ్ పోటీలు నిర్వహించారు. శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. శాస్త్రం ప్రాధాన్యతను పాఠశాల కరస్పండెంట్ సముద్రాల గీత, వివరించి,శాస్త్రీయ ఆలోచనలను అలవరుచుకోవాలని, విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన పై స్క్రిప్ట్ ప్రదర్శించారు.ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ కాకుస్తాం, విమల,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తర్నం (బి) గ్రామంలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

**నేరడిగొండ ఫిబ్రవరి 28 ( ప్రజాజ్యోతి,):** నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తర్నం బి గ్రామంలో సార్వత్రిక రోగనిరోధక శక్తి (యూనివర్సల్ ఇమ్యునైజేషన్) కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పవార్ రవీందర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పర్యవేక్షించారు. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఏఎన్ఎం మందుల శ్యామల, గంగామణి, కే అనురాధ,ఆశా కార్యకర్తలు చిన్నారులకు పోలియో చుక్కలు, ఇతర టీకాలు వేశారు. గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పోషకాహారంపై అవగాహన కల్పించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలు పొందారు. వ్యాక్సిన్ల నాణ్యతను కాపాడుతూ రికార్డులను సక్రమంగా నమోదు చేశారు.



# బాసర ఘాట్ వద్ద తృటిలో తప్పిన ప్రమాదం

**ఖానాపూర్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):** పుణ్య స్థానాలు ఆచరించే దిశలో మహిళ గోదారిలోకి దిగి ప్రమాదవశాత్తు మునిగిపోతుండగా పోలీసులు అప్రమాత్తమై కాపాడిన వైనం చోటుచేసుకుంది నిర్మల్ జిల్లా బాసర లోని మొదటి ఘాట్, గోదావరి నది వద్ద తృటిలోప్రమాదం తప్పింది.నిజామాబాద్ జిల్లా చిన్నాపూర్ తాండ గ్రామానికి చెందిన అరుణాదేవి (32) గోదావరిలో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా లోతు నీటిలోకి జారిపడి మునిగిపోతుండగా యాత్రికులు గమనించారు. అక్కడ ఉన్న భక్తులు సహాయం కోసం కేకలు వేయడంతో వెంటనే అప్రమత్తమైన బాసర పోలీసులు, ఆలయ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు ప్రారంభించారు. పరిస్థితి తీవ్రమవుతుండటంతో వెంటనే చీరలు, తాళ్లు విసిరి ఆమెను పట్టుకుని సమన్వయంతో బయటకు లాగి సురక్షితంగా రక్షించారు.బాసర పోలీసుల సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలతో అరుణాదేవి ప్రాణాపాయం నుంచి బయటపడింది.ఈ ఘటనతో అక్కడి యాత్రికుల్లో కాసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, స్థానిక పోలీసుల అప్పటి కప్పుడు చర్యలతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.



ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బందిని అక్కడున్న భక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ గోదావరి ఘాట్‌ల వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది, అప్రమత్తతతో వ్యవహరించి ఘాట్ దగ్గర నిరంతరం గస్తీ కాస్తూ, ప్రాణాలను కాపాడిన బాసర పోలీసులను, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా ఇన్స్పెక్టర్ కిరణ్ లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు. అయితే స్నానాలు ఆచరించే దిశలో అక్కడి గోదారి పర్యావక ప్రాంతంలో లోతుపాతులను పరిస్థితులను భక్తులు అవగాతం చేసుకోవాలని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల కోరారు

# ఆర్జీయుకేటీ బాసరలో వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బాసర ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, బాసరలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం నాడు అత్యంత వైభవంగా జరిగాయి. ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో "విమెన్ ఇన్ సైన్స్: క్యాటలైసింగ్ రైసింగ్ తెలంగాణ & వికసిత భారత్ " అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథుల సందేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ ప్రొ. ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే యూనివర్సిటీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వికసిత భారత్ నిర్మాణంలో మహిళా శాస్త్రవేత్తల పాత్ర కీలకమని ఆయన కొనియాడారు. యూనివర్సిటీ ఓ.ఎస్.డి & అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొ. ఇ.మురళీదర్శన్ మాట్లాడుతూ, పరిశోధన సంస్కృతిని బలోపేతం చేయడం ద్వారానే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, విద్యార్థులు సర్ సి.వి. రామన్ వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### ప్రముఖ వక్తల ప్రసంగాలు

ఈ వేడుకల్లో పలువురు నిపుణులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు: ప్రొ. వి. కాంచన (ఐ.ఐ.టి. హైదరాబాద్): వీరు ఐఐటి హైదరాబాద్‌లోని ఫిజిక్స్ విభాగంలో విశిష్ట ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. టోపోలాజికల్ మెటీరియల్స్ మరియు ఎలక్ట్రానిక్ స్ట్రక్చర్ థియరీలో తనకున్న అపారమైన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. సైన్స్ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, వారు ఎలా అద్భుతమైన పరిశోధనలు చేయవచ్చో వివరిస్తూ విద్యార్థినులకు ఒక స్ఫూర్తిదాయక రోల్ మోడల్‌గా నిలిచారు. ప్రొ. జి.ఎస్. వైదీశ్వరన్ (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్): స్కూల్ ఆఫ్ ఫిజిక్స్‌కు చెందిన వీరు కంప్యూటేషనల్ ఫిజిక్స్ మరియు మెటీరియల్ సైన్స్‌లో నిపుణులు. అధిక పీడనం వద్ద పదార్థాల ప్రవర్తన మరియు ఎలక్ట్రానిక్ లక్షణాలను కంప్యూటేషనల్ పద్ధతుల ద్వారా ఎలా విశ్లేషించవచ్చో



వివరించారు. పరిశోధనల్లో 'ఫస్ట్-ప్రిన్సిపుల్ కాలిక్యులేషన్స్' ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రొ. జి. కృష్ణ చైతన్య (ఎస్.ఆర్.టి.ఎం.యూనివర్సిటీ, నాందేడ్): క్వాంటం కెమిస్ట్రీ మరియు స్పెక్ట్రోస్కోపీ రంగాల్లో వీరికి అంతర్జాతీయ గుర్తింపు ఉంది. పరమాణు నిర్మాణం, రేషనల్ డ్రగ్ డిజైన్ (ఔషధాల తయారీ)లో క్వాంటం కెమిస్ట్రీ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమైన తన పరిశోధనల ద్వారా సైన్స్ విద్యార్థులకు పరిశోధనా పత్రాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రొ. ఏ. ఉమ (జె.ఎన్.టి.యు.హెచ్.,దహైదరాబాద్): జె.ఎన్.టి.యు.హెచ్‌లోని సెంటర్ ఫర్ బయోటెక్నాలజీకి చెందిన వీరు, మైక్రోబియల్ సైన్సెస్ మరియు ఫెర్మెంటేషన్ టెక్నాలజీలో నిపుణులు. వైద్యం మరియు పారిశ్రామిక రంగాల్లో బయోటెక్నాలజీ అప్లికేషన్స్, ముఖ్యంగా పర్యావరణ శుద్ధి గురించి వివరించారు. ప్రొ. ఓదేలు వంగా (యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్): యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న వీరు, సైన్స్ మరియు టెక్నాలజీ అనుసంధానం గురించి మాట్లాడారు. మెషిన్ లెర్నింగ్ మరియు బయోఇన్ఫర్మేటిక్స్ కలయికతో ఆరోగ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. నిజ జీవితంలోని శాస్త్రీయ సవాళ్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలను ఎలా కనుగొనవచ్చో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# ఝురిపూనాగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో సైన్ దినోత్సవం



**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ):** తలమడుగు మండలం ఝురి -పూనాగూడ ఆశ్రమ పాఠశాల (బాలురు) లో శనివారం అంతర్జాతీయ సైన్స్ దినోత్సవన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సైన్స్ డేను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, ప్రదర్శన ను ఉపాధ్యాయులు పరిశీంచారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు భోజ రెడ్డి, రమేష్ల ను విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి , ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్, కిషన్, సాంబన్న, పోతన్న , ధరమ్ సింగ్, కమలాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషిని అందరూ కొనియాడారు.







# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి..

**కరస్పాండెంట్ ఓంకార్ దేశాయ్**

**బాసర ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి):** బాసర మండల కేంద్రంలోని హంసవాహిని పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వారి వారి విజ్ఞాన ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ ఓంకార్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆవిష్కరణలు చేసి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్కూల్ ప్రాంగణంలో విద్యార్థిని,విద్యార్థులు వినూత్న రీతిలో ప్రయోగాలను తయారుచేసి వివరిస్తూ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రయోగాలను చూసి పాఠశాల సైన్స్ టీచర్ అపర్ణ,యోగిత మరియు విద్యార్థులను అభినందించారు.

# నేడు మాదిగ అమరవీరుల సంస్మరణ విజయవంతం చేయండి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి :** ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలను , మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకుందమని వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పుదమని,వారి జ్ఞాపకాలను స్మరించుకుందమని,జిల్లా స్థాయిలో 18మండలాల కేంద్రాలలో,గ్రామాలలో మాదిగ పల్లెల్లో పెద్ద ఎత్తున మాదిగ అమరవీరుల సంస్మరణ సభలను కార్యక్రమాలని,మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తెరపాక శంకర్ మాదిగ,కోలగని రాజు మాదిగ ఉన్నారు.



